క్లుప్తంగా

జోరుగా డ్రైనేజీ పనులు


నిర్మిస్తున్న మురికి కాల్వలు

సాక్షి ఎఫెక్ట్..

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని అల్గోల్ రోడ్డులో సంగమిత్ర స్కూల్ సమీపంలో మురికి కాలువ నిర్మాణ పనులు చేపట్టారు. ఫిబ్రవరి 13న సాక్షి దినపత్రికలో 'రోడ్డంతా గుంతలమయం' అనే శీర్షికన వార్త ప్రచురితమైంది. మురికి కాలువలు లేక మురుగునీరు రోడ్డుపై చేరి గుంతలు ఏర్పడుతున్నాయి. మురికి నీటి వల్ల మహీంద్రకాలనీ రోడ్డు అధ్వానంగా తయారైంది. ప్రజలు మురికి నీటిలోనే రాకపోకలు సాగించాల్సి వస్తుంది. స్పందించిన మున్సిపల్ అధికారులు మురికి కాల్వల పనులు చేస్తున్నారు.

పది విద్యార్థులకు అవగాహన


అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

న్యాల్‌కల్(జహీరాబాద్): పది పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. మండలంలో ఎనిమిది జెడ్పీహెచ్‌సీ, ఒక కేజీబీవీ విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. మెటల్‌కుంట పరీక్షా కేంద్రంలో 127 మంది, న్యాల్‌కల్ పరీక్షా కేంద్రంలో 150 మంది, హద్నూర్ పరీక్షా కేంద్రంలో 139 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. పరీక్షలకు సంబంధించి గురువారం ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు.

మళ్లీ నిర్మిస్తే కఠిన చర్యలు

పంచాయతీ కార్యదర్శి సుభాష్


నిర్మాణాన్ని కూల్చివేస్తున్న సిబ్బంది

పటాన్‌చెరు టౌన్: కూల్చేసిన అక్రమ కట్టడాలను మళ్లీ నిర్మిస్తే కఠిన చర్యలు తప్పవని ఇంద్రేశం గ్రామ పంచాయతీ కార్యదర్శి సుభాష్ హెచ్చరించారు. గురువారం మండలంలోని ఇంద్రేశం గ్రామ పరిధిలో పెట్రోల్ బంక్ సమీపంలో గ్రామ పంచాయతీ నుంచి తీసుకున్న అనుమతులకు మించి భవనం నిర్మిస్తుండటంతో నోటీసులు జారీ చేశారు. అయినా వినకుండా పనులు చేస్తుండటంతో కూల్చివేసినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ నుంచి తీసుకున్న అనుమతుల మేరకు నిర్మాణాలు చేపట్టాలని కార్యదర్శి సుభాష్ సూచించారు.

నీటి సమస్య తలెత్తకుండా చర్యలు: ఎంపీడీఓ


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ రమేష్‌బాబు

కల్హేర్(నారాయణఖేడ్): వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని కల్హేర్ ఎంపీడీఓ రమేష్‌బాబు సూచించారు. గురువారం కల్హేర్ మండల పరిషత్తులో పంచాయతీ సెక్రటరీలు, ఈజీఎస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ పథకం కింద శాశ్వత పనులు చేపట్టాలని ఆదేశించారు. ఎల్‌ఆర్‌ఎస్, ఇతర పనులపై దిశనిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస్, ఏపీఓ వేణుమాధవ్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణ


అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నేతలు

సదాశివపేట(సంగారెడ్డి): మండల పరిధిలోని నందికందిలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు, వరుణ్‌కుమార్, యాదయ్య, గోపాల్, ప్రకాశ్‌రాథోడ్, దుర్గప్రసాద్, జగన్, రామరావ్, ప్రకాశం, నందకిషోర్, సుధాకర్, సునిల్, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

● అతివేగం.. ఆందోళనకరం

ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, పరిమిత వేగంతో వెళ్లాలని అధికారులు పలుమార్లు చెప్పినా జనాల్లో మార్పు రావడం లేదు. ఓవర్ స్పీడ్‌తో వెళ్ల యాక్సిడెంట్లు చేస్తున్నారు.. హారన్ కొట్టకుండా రివర్స్ తీస్తూ వెనక ఉన్నవారి పైకి వాహనాలను తీసుకెళ్తున్నారు. కూడళ్లలో రెడ్‌లైట్ పడినా సిగ్నల్ జంప్ చేసి వెళ్తున్నారు. జీబ్రాలైన్స్ దాటి ఆగుతున్నారు. గురువారం సంగారెడ్డి ఐబీ గెస్ట్ హౌస్ చౌరస్తా దగ్గర వాహనదారుల నిర్లక్ష్యంతో కొన్ని వాహనాలు పాడయ్యాయి. ఇతరుల ర్యాష్ డ్రైవింగ్ వల్ల ముగ్గురు వాహనదారులు కింద పడిపోయారు.

- సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, సంగారెడ్డి


సంగారెడ్డి ఐబీ గెస్ట్ హౌస్ చౌరస్తా వద్ద అడ్డదిడ్డంగా వెళ్తున్న వాహనదారులు


హారన్ కొట్టకుండా కారు రివర్స్ తీయడంతో గాయపడ్డ వాహనదారుడు


పక్కనుంచి ఆటోవాలా అతివేగంగా వెళ్లటంతో సడెన్ బ్రేక్ వేసి పడిపోయిన వాహనదారుడు

డెత్‌స్పాట్‌గా.. మహబూబ్‌సాగర్ చెరువు

- నియంత్రణ చర్యల్లో నిర్లక్ష్యం
- సెక్యూరిటీ గార్డు, సీసీ కెమెరాల పర్యవేక్షణ కరువు
- ప్రమాదాలు, ఆత్మహత్యలకు కేరాఫ్
- మూడు నెలల్లో 10 నుంచి 15 మృతదేహాలు వెలికితీత


చెరువుకట్టపై కనిపించని హెచ్చరిక బోర్డులు

సంగారెడ్డి క్రైమ్: జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో చూడగల ప్రదేశాల్లో మహబూబ్‌సాగర్ (మినీ ట్యాంక్ బండ్) చెరువుకట్ట ఒకటి. కాని, ప్రస్తుతం ఆత్మహత్యలకు కేరాఫ్ అడ్రస్‌గా మారుతోంది. చెరువులోకి దూకి ఆత్మహత్య చేసుకుంటున్న సంఘటనలు తరచూ వెలుగు చూస్తున్నాయి. మహబూబ్‌సాగర్ చెరువు చుట్టూ రక్షణ కంచె లేక ఆత్మహత్య చేసుకునే వారు కట్టపై నుంచి చెరువులోకి దూకుతున్నారు. తాజాగా ఈ నెల 17న మెదక్ జిల్లాకు చెందిన తల్లి, కూతుళ్లు చెరువులోకి దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపింది. రెండు మూడు రోజుల తర్వాత మృతదేహాలు తేలా యి. ఇలా గడిచిన మూడు నెలల్లో 10 నుంచి 15 గుర్తుతెలియని మృతదేహాలు తేలడంతో పోలీసులు బయటకు తీస్తున్నారు. దీంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పటిష్ట నిఘానేత్రం

గత ప్రభుత్వాలు మహబూబ్‌సాగర్ చెరువుని మినీ ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి పేరుతో శిలాఫలాకాలు ఏర్పాటు చేశారు. యడమే ఆలస్యం. దానికి తగ్గట్టు పరిసరాల్లో కనీసం సెక్యూరిటీ, భద్రత బోర్డులు, సీసీ కెమెరాలు కూడా కనిపించదు. రాత్రి సమయాల్లో పోలీసుల పెట్రోలింగ్ కూడా చేయడం లేదు. ప్రారంభంలో ఇక్కడ ఏఎస్‌ఐ స్థాయి అధికారితో పాటు ఐదు మంది సిబ్బంది నిత్యం విధుల్లో ఉండేవారు. ప్రస్తుతం ఒక్క కానిస్టేబుల్ కూడా విధుల్లో ఉండలేకపోవడం గమనార్హం.

కనిపించని హెచ్చరిక బోర్డులు

చెరువును చూడటానికి నిత్యం పట్టణ ప్రజలతో పాటు, చుట్టు పక్క గ్రామాల ప్రజలు దాదాపు 500 మంది వస్తుంటారు. చిన్నారులు, యువతి, యువకులు, ప్రేమికులు చెరువు కట్ట అందాలను చూడటానికి వస్తుంటారు. చెరువు కట్టపై హెచ్చరిక బోర్డులు, ప్రమాదకరస్థాయి నీటి మట్టం, లోతు బోర్డులు, చెరువుకట్టపై రెండు వైపులా లేని కంచె. దీంతో పాటు అసాంఘిక కార్యకలాపాలు, మద్యం సేవించి చెరువులో చేపలు పట్టబోయి, ఈతరాక చెరువులో పడి ప్రాణాలు కోల్పోతున్నారు.

రక్షణ చర్యలు చేపడతాం



చెరువు కట్టపై రెండు వైపులా రక్షణ కంచెలు, సీసీ కెమెరాలు తర్వలో ఏర్పాటు చేస్తాం. రాత్రి సమయాల్లో భద్రత సిబ్బందితో పాటు, పోలీస్ పెట్రోలింగ్ వాహనం చెరువు కట్టపై ఉండేలా చూస్తాం. చెరువు కట్టపైకి పాదాచార్యులు, సందర్శకుల ఎప్పుడు పడితే అప్పుడు రాకుండా సరైన సమయపాలన ప్రణాళికలు బోర్డు ఏర్పాటు చేసేలా ప్రయత్నిస్తాం. చెరువు కట్టపై హెచ్చరిక బోర్డులు ఏర్పాటుతో పాటు, గజఈత గాళ్లను 24 గంటలు అందుబాటులో ఉంచుతాం

- రమేష్ పట్టణ సీఐ

ఎల్ఐసీ ఏజెంట్ల సమస్యలు సభలో చర్చిస్తా

ఎంపీ సురేశ్ షెట్కార్


ఎంపీ సురేశ్ షెట్కార్‌ను కలిసిన ఏజెంట్లు

జహీరాబాద్ టౌన్: ఎల్ఐసీ ఏజెంట్ల డిమాండ్‌లు న్యాయబద్ధమైనవని వారి సమస్యల్ని పార్లమెంట్‌లో ప్రస్తావిస్తానని ఎంపీ సురేశ్ షెట్కార్ పేర్కొన్నారు. జహీరాబాద్ ఎల్ఐసీ ఏజెంట్లు న్యూఢిల్లీలో ఎంపీ సురేశ్ షెట్కార్‌ను గురువారం కలిసి తమ సమస్యలను చెప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... ఏజెంట్ల కోసం భవన నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఎంపీని కలిసిన వారిలో సికింద్రాబాద్ డివిజన్ నాయకులు తోట వెంకటేశం, మాధవరావు, బ్రాంచ్ అధ్యక్షులు విఠల్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ అల్కరి దుర్గయ్య, కాశీనాథ్, సంగారెడ్డి, అశోక్, బి.వెంకటేశం, రాంచందర్, మోహన్‌సింగ్ తదితరులున్నారు.

పేదల ఇళ్లను క్రమబద్ధీకరించాలి


వినతిపత్రం అందజేస్తున్న బాధితులు

జిన్నారం(పటాన్‌చెరు): జీఓ 59 కింద డబ్బులు చెల్లించిన వారి నివాసాలు క్రమబద్ధీకరించాలని బాధితులు కోరారు. గురువారం తహసీల్దార్ భిక్షపతిని మాజీ ఎంపీపీ రవీందర్‌రెడ్డి, పలువురు కలిసి వినతిపత్రం అందజేశారు. జీఓ 59 నివాసాల క్రమబద్ధీకరణకు దరఖాస్తులు చేసి నిర్దేశిత డబ్బులు కూడా చెల్లించినట్లు తెలిపారు. అధిక సంఖ్యలో వంద, యాభై శాతం డబ్బులను చెల్లించినా నివాసాల క్రమబద్ధీకరణ జరగలేదని, తమకు న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వం నివాసాల క్రమబద్ధీకరణ అంశంపై ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేదని, ఈ వ్యవహారంపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తహసీల్దార్ పేర్కొన్నారు.

పాడి రైతుల ఆందోళన


ఆర్డీఓ ఆఫీసు వద్ద ధర్నా చేస్తున్న రైతులు

జహీరాబాద్ టౌన్: పాడి రైతులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం నిరసన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని సుమారు 250 మంది పాడి రైతులు అతిథిగృహం నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, ధర్నా చేశారు. క్యాన్‌లో తీసుకొచ్చిన పాలను పారబోసి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జహీరాబాద్ సమీపంలోని హట్సన్ ఆగ్రో కంపెనీ యాజమాన్యం తమను పట్టించుకోవడంలేదని వాపోయారు. పాడి రైతుల నుంచి పాలను కొనుగోలు చేస్తామని కంపెనీ ప్రారంభంలో చెప్పి.. మహారాష్ట్ర, కర్నాటక నుంచి పాలను సేకరిస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థ విజయ డైయిరీకి పాలు సరఫరా చేసిన పలు కారణాలు చూపుతూ తక్కువ రేటు కట్టిస్తుందని ఆరోపించారు. ప్రైవేట్ డైయిరీల యాజమాన్యాలు తక్కువ ధరకు పాలను కొంటున్నారని తెలిపారు. దాణా, పశుగ్రాసం, పశువుల ధరలు పెరగడంతో తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. హట్సన్ కంపెనీ వారు కేంద్రాలను ఏర్పాటు చేసి పాలను కొనుగోలు చేయాలని కోరారు. లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

బాధ్యతగా విధులు నిర్వర్తించాలి


నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ శంకర్

సంగారెడ్డి: ప్రతి ప్రభుత్వ అధికారి విధుల పట్ల అలసత్వం వహించొద్దని ఎంపీడీఓ శంకర్ పేర్కొన్నారు. గురువారం చౌటకురు మండలంలోని వేడికోల్ గ్రామాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని నర్సరీ, డంప్‌యార్డ్‌ను పరిశీలించి గ్రామంలోని విధులను శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. వేసవి దృష్ట్యా మంచినీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి రంజిత్, ఫీల్డ్‌అసిస్టెంట్ మొగులయ్య, సిబ్బంది తదితరులు ఉన్నారు.

నైపుణ్య ఆధారిత విద్యపై శిక్షణ


మాట్లాడుతున్న నిపుణులు శ్రీనివాస్

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాలలో గురువారం నైపుణ్య ఆధారిత విద్యపై శిక్షణ తరగతులు నిర్వహించారు. కళాశాలలోని బీబీఏ, బికాం, బీఎస్సీ ఫైనల్ ఇయర్ వంద మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హరికుమార్ మాట్లాడుతూ.. స్కిల్ బెస్ట్ ఎడ్యుకేషన్ వర్క్‌షాపు వల్ల వ్యక్తిగతం, వృత్తిపరమైన వృద్ధికి దోహదపడుతుందన్నారు. నైపుణ్యం వల్ల ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయన్నారు. నిపుణులు శ్రీనివాస్ కోసూరి, ప్రతీక్ కుమార్, సుమిత్ బెనర్జీ, మునావర్‌లు బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, సెల్ఫ్ మేనేజ్‌మెంట్, కమ్యూనికేషన్ స్కిల్స్‌పై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు శ్రీనివాస్‌రెడ్డి, కోఆర్డినేటర్ నర్సింలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన


శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ పుష్ప

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మల్లికార్జున్‌నగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న పార్కు అభివృద్ధి పనులు గురువారం కార్పొరేటర్ పుష్ప పరిశీలించారు. ఈ సందర్భంగా పార్కులోని పలు పనులకు కాలనీ వాసులతో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అభివృద్ధి కార్యక్రమాల్లో నాణ్యత లోపించకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రఘురాం రెడ్డి తదితరులు ఉన్నారు.

అత్తపై దాడి.. అల్లుడికి రిమాండ్

పుల్‌కల్(అందోల్): అత్తపై దాడిచేసి పరారీలో ఉన్న అల్లుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పుల్‌కల్ ఎస్ఐ క్రాంతికుమార్ పాటిల్ తెలిపారు. వివరాలు ఇలా.. మునిపల్లి మండలం తక్కడపల్లికి చెందిన గొల్ల క్రిష్ణను పుల్‌కల్ గ్రామానికి చెందిన గొల్ల పూజితకు ఇచ్చిరికం తెచ్చి పెళ్లి చేశారు. 2023 మే 16న బాగా మద్యం సేవించి అత్త చంద్రకళ , భార్య పూజితతో గొడవపడ్డాడు. ఈ సంఘటనలో అత్తకు తీవ్రగాయాలు కావడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లింది. దీంతో భయాందోళనకు గురై క్రిష్ణ అప్పటి నుంచి పరారీలో ఉన్నాడు. కనీసం తల్లిదండ్రులు, భార్యకు సమాచారం లేకుండా పరారీలో ఉన్నాడు. 19న హైదరాబాద్‌లో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

అధికారుల సూచనలు తప్పనిసరి

నారాయణఖేడ్: రైతులు పంటలకు సంబంధించి వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటించాలని ఏడీఏ నూతన్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం ఆయన ఏఈఓ రఘుతో కలిసి తుర్కాపల్లి శివారులో సాగు చేసిన వరి, జొన్న ఇతర పంటలను పరిశీలించారు. వరిలో కాండం తొలుచు, మొగి పురుగు ఆశించినట్లు గుర్తించారు. పంటలకు సోకే తెగుళ్ల, నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. తెగుళ్ల సోకితే నేరుగా ఫర్టిలైజర్ దుకాణాలకు వెళ్లకుండా వ్యవసాయ అధికారులను సంప్రదించి వారిచ్చే సూచనలు పాటిస్తే పెట్టుబడులు తగ్గుతాయన్నారు.

షాను కలసిన అంజిరెడ్డి


కేంద్ర మంత్రి అమిత్‌షాతో ఎమ్మెల్సీ అంజిరెడ్డి దంపతులు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఎన్నికైన అంజిరెడ్డి గురువారం డిల్లీలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి సంజయ్, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, ఎంపీ రఘునందన్‌రావులతో కలసి అమిత్‌షాను కలిసినట్లు వివరించారు. కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి ఉన్నట్లు తెలిపారు.

అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు

జిన్నారం (పటాన్‌చెరు): జిన్నారం మండలం శివనగర్ గ్రామంలో టీఎస్ఐ పాస్‌కు కేటాయించిన స్థలాల్లో కాకుండా ఉప్పరివానికుంట శిఖంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని రైతులు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం గ్రామస్తులు, రైతులు ఇరిగేషన్, పోలీస్, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు ఇరిగేషన్ ఏఈ ప్రసాద్, ఎస్సై నాగలక్ష్మి, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్ కలసి అక్రమ నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా టీఎస్ ఐపాస్‌కు కేటాయించిన స్థలాల్లోనే నిర్మాణాలు చేపడుతున్నామని పారిశ్రామికవేత్తలు చెబుతున్నారు. రెండు రోజుల్లో ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు అధికారులు స్పష్టం చేశారు.

అక్రమ కట్టడాలపై చర్యలు


అక్రమ నిర్మాణాలపై విచారణ చేస్తున్న డీఎల్పీఓ

హత్నూర (సంగారెడ్డి): అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని డీఎల్పీఓ అనిత అన్నారు. బోరుపట్ల గ్రామానికి చెందిన పలువురు నాయకులు గ్రామశివారులోని న్యారేటి కుంటలో ఓ పరిశ్రమ చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో గురువారం డీఎల్పీఓ నిర్మాణాలు చేపడుతున్న స్థలాన్ని పరిశీలించారు. కట్టడాలపై పూర్తిస్థాయి విచారణ చేసి కలెక్టర్‌కు నివేదిక ఇస్తానని తెలిపారు. అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీఈఓ యూసఫ్ , గ్రామపంచాయతీ కార్యదర్శి రాకేష్‌కుమార్, ఫిర్యాదుదారులు తలారి మల్లేశం, శ్రీశైలం, ఆంజనేయులు ఉన్నారు.

ప్రతి కుటుంబానికి వంద రోజుల పనిదినాలు


మాట్లాడుతున్న ఎంపీడీఓ అంజయ్య

వట్‌పల్లి(అందోల్): ఉపాధిహామీ పథకంలో చేపడుతున్న పనులు ప్రతి ఉపాధి కూలీ కుటుంబానికి 100 రోజుల పని దినాలు కల్పించాలని ఎంపీడీఓ అంజయ్య అన్నారు. గురువారం ఉపాధిహామీ ఫీల్డ్ ఆఫీసర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఉపయోగపడేలా ఉపాధి హామీ పనులను నిర్వహించాలన్నారు. అవినీతి లేకుండా పనిచేసిన కూలీకే డబ్బులు జమ చేయాలని ఆదేశించారు. ఎండలు దృష్ట్యా ఉదయమే వచ్చి పనులు చేసి మధ్యాహ్నం వరకు ఇంటికి వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ పైప్‌లైన్‌కు మరమ్మతులు

సంగారెడ్డి క్రైమ్: పట్టణంలోని మహిళా ప్రాంగణం ఎదుట మిషన్‌భగీరథ పైప్‌లైన్ లీకేజీ అవుతుంది. ఈ క్రమంలో 'నీరంతా నేలపాలు' అంటూ 20న ప్రచురితమైన సాక్షి కథనానికి స్పందించిన మిషన్ భగీరథ అధికారులు స్పందించారు. సిబ్బందితో కలిసి భగీరథ పైప్‌లైన్‌కు మరమ్మతులు చేశారు.

◆ మందుబాబులకు జరిమానా

పటాన్‌చెరు టౌన్: డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుపడిన వాహనదారులకు జిల్లా కోర్టు జరిమానా విధించిన సంఘటన పటాన్‌చెరు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ట్రాఫిక్ సీఐ లాలూనాయక్ కథనం ప్రకారం.. బుధవారం నిర్వహించిన తనిఖీల్లో 10 మందిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. వారిని గురువారం సంగారెడ్డి కోర్టులో హాజరుపర్చగా 8 మందికి ఒక్కొక్కరికి రూ. 2 వేల చొప్పున, ఇద్దరికి రూ.1500 జరిమానా విధించినట్లు ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు.

◆ బ్లాక్‌స్పాట్‌ల గుర్తింపు

జహీరాబాద్: జాతీయ రహదారిపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు బ్లాక్‌స్పాట్‌లను గుర్తించారు. గురువారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఐ శివలింగం, ఎస్.ఐ కాశీనాథ్‌లు 65వ జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగే ప్రాంతాలు ఎక్కువగా ఉన్నాయని గుర్తించారు. వీటిపై నేషనల్ హైవే అథారిటి అధికారులకు, స్థానిక పోలీసు స్టేషన్‌ల హౌజ్ ఆఫీసర్‌లకు తగు సూచనలు చేశారు.

◆ బాల్య వివాహాలపై అవగాహన

వట్‌పల్లి(అందోల్): బాల్య వివాహం ఓ సామాజిక దురాచారమని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు అన్నారు. గురువారం అందోల్‌లోని కన్‌సాన్‌పల్లి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. బాల్య వివాహాలను అరికట్టడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై నాటక ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. బాలికల విద్యతోనే సామాజిక పురోగతి సాధిస్తుందని తెలిపారు.

◆ షార్ట్ టర్మ్ ఎంసెట్ కోచింగ్ ప్రారంభం

సదాశివపేట(సంగారెడ్డి): పట్టణంలోని భవిత జూనియర్ కళాశాలలో గురువారం షార్ట్ టర్మ్ ఎంసెట్ కోచింగ్ సాధారణ ఫీజుతో ప్రారంభించారు. మార్చి 24 నుంచి 25 తేదీల్లో విద్యార్థులకు ఉచిత డెమో తరగతులు నిర్వహించనున్నట్లు కళాశాల కరస్పాండెంట్ బాల్‌రాజ్ తెలిపారు. షార్ట్ టర్మ్ కోచింగ్‌కు సంబంధించిన కరపత్రం విడుదల చేశారు.

◆ గురుకుల పాఠశాల సందర్శన

రాయికోడ్(అందోల్): మండలంలోని అల్లాపూర్ గ్రామ శివారులోని సాంఘిక సంక్షేమ ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలను ఎంపీడీఓ ఎం.ఎం.షరీఫ్ సందర్శించారు. విద్యార్థుల తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. భోజన రుచిపై బాలికల అభిప్రాయాలను తెలుసుకున్నారు. వేసవి ఎండ తీవ్రత దృష్ట్యా పిల్లల ఆరోగ్య భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

◆ ఎల్‌ఓసీ అందజేత

పటాన్‌చెరు: నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో సీఎం సహాయనిధి అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపారు. డివిజన్‌కి చెందిన సన్నీ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్యం కోసం ఎమ్మెల్యే సహకారంతో సీఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంజూరైన లక్ష రూపాయల విలువైన ఎల్‌ఓసీని బాధిత కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే అందచేశారు.

◆ చాప్టా(కె)లో సప్తాహ ప్రారంభం

నారాయణఖేడ్: మండలంలోని చాప్టా(కె)లో అఖండ హరినామ సప్తాహ కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. కేదార్‌నాథ్ ప్రధాన పూజారి శివలింగస్వామి, అంతర్‌గామ రుక్మిణి పాండురంగ ఆలయ పీఠాధిపతి కరణ్ గజేంద్రభారతి మహారాజ్, పీసీసీ సభ్యులు కర్నె శ్రీనివాస్ తదితరులు పాల్గొని పూజ నిర్వహించి సప్తాహను ప్రారంభించారు. అంతకుముందు గాథపారాయణం నిర్వహించారు. సప్తాహ వారం రోజులపాటు నిరంతరంగా హరినామ సంకీర్తనం నిర్వహించే పవిత్ర కార్యక్రమమని తెలిపారు.